క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట టౌన్: ఇటీవల కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డీసీసీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో వాగులు, చెరువుల దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంత రైతులు, పశువుల, గొర్రెలకాపరులు, మృత్స్యకారులు, వృద్ధులు చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

సీజనల్ వ్యాధులపై ఉచితవైద్యశిబిరం

మరికల్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు రాకేష్‌గౌడ్, శ్రియ, యశ్వంత్ గ్రామస్తులకు చికిత్సలుచేసి మందులను పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తున్న సందర్భంగా సిజనల్‌వ్యాధులు వ్యాపిస్తుండటంతో అన్నిరకాల వ్యాధులపై చికిత్సలు చేయించడం కోసమే ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అతిథి అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలి

దామరగిద్ద: ఉన్నత విద్యాశాఖ డిగ్రీకళాశాలల్లో పనిచేసేందుకు అథితి అధ్యాపకుల నియామానికి ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్‌పై గతంలో పనిచేసిన అథితి అధ్యాపకులు కోర్టును ఆశ్రయించడంతో మంగళవారం హైకోర్టు స్టే విధించినందను గతంలో పనిచేసిన వారిని ఈ ఏడాది విధుల్లోకి తీసుకోవాలని డిగ్రీ లెక్చరర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్ కుమార్, గోపాల్ కోరారు.

చేనేత కార్మికులకు అవగాహన

నారాయణపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేతకార్మిక సంక్షేమ పథకాలపై బుధవారం స్థానిక ఎస్‌ఆర్ గార్డెన్‌లో అవగాహన కల్పించారు. చేనేత ప్రాంతీయ ఉపసంచాలకులు ఎం.వెంకటేశం మాట్లాడుతూ.. చేనేత కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ డి.బాబు, సహకార సంఘాల అధ్యక్షుడు ఆంజనేయులు, బి.సతీశ్, శ్రీనివాస్, అంజిలప్ప పాల్గొన్నారు.

అవినీతిని ఎండగడతాం



నారాయణపేట రూరల్: బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న అవినీతిని ప్రజాకోర్టులో ఎండగడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేల అవినీతి చిట్టాను విప్పుతామని ఘాటుగా స్పందించారు. పేదలకు ఒక్క డబల్‌బెడ్రూం ఇల్లు కట్టించలేదని, ప్రజల అవసరాలు, హామీలు తీర్చేందుకు అవసరమైన నిధులు తెచ్చేందుకు సీఎం దగ్గర మాట్లాడే ధైర్యం లేదని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో రతంగపాండురెడ్డి, శ్రీనివాసులు, ప్రభాకరవర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి

మరికల్: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని గ్రామాల రైతులు రాంచంద్రయ్య, మధు, వెంకటయ్య డిమాండ్ చేశారు. కంపెనీ ఎదుట బుధవారం 26వ రోజు రిలే నిరవధిక దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిత్తనూర్ ఇథనాల్ కంపెనీకి కోయిల్‌సాగర్ నీళ్లను వెంటనే నిలిపి వేయాలన్నారు. 26రోజులుగా రైతులు దీక్షలు చేస్తుంటే ఏ ఒక్క ప్రజాప్రతినిధి స్పందించకపోవడం దూరదృష్టకరమన్నారు. వెంటనే కంపెనీని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే ఎన్నికల్లో ప్రజల చేతిలో ఓటమి తప్పదన్నారు. కార్యక్రమంలో నర్సింహులు, ఆంజనేయులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా అక్బర్ అలీ సవారీ



ఊట్కూరు: మండల కేంద్రంలోని బుధవారం తెల్లవారుజామున అక్బర్‌అలీ సవారీ కనుల పండువగా నిర్వహించారు. స్థానిక పాతపేట నుంచి అక్బర్‌అలీ పీర్లు తెల్లవారుజామున 4గంటలకు గ్రామపురవీధుల గుండా మేళతాళాలతో శోభయాత్ర చేపట్టారు. ఈ పీర్లపండగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కులమతాలకు అతీతంగా మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓరియంటేషన్ ప్రోగ్రాం

ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం బుధవారం నిర్వాహించారు. ధన్వాడ, దామరగిద్ద, నారాయణపేట్ మూడు మండలాలకి చెందిన ఉపాధ్యాయులతో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఏఎంఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్రకుమార్, సెక్టోరియల్ ఇంచార్జి నాగార్జున, హెచ్‌ఎం రమేష్‌శెట్టి పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం

- నిషేధం విధించినా పట్టనట్లు వ్యవహరిస్తున్న వైనం
- అధికారుల పర్యవేక్షణ కరువై విచ్చలవిడిగా ప్లాస్టిక్ విక్రయాలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



సత్యనారాయణ చౌరస్తాలో పారవేసిన ప్లాస్టిక్ కవర్లు



సివిల్‌లైన్‌లో ప్రధాన డ్రైయినేజీలో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

నారాయణపేట టౌన్: ప్లాస్టిక్ వినియోగం జీవరాశులకు ఎంత ప్రమాదమో ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు సభలు సమావేశాల్లో చర్చిస్తూనే ఉన్నారు. పూర్తిస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువై విక్రయాలపై కన్నెత్తిచూడటం లేదని పలువురు వాపోతున్నారు. అధికారులు అప్పడప్పుడు నామమాత్రపు తనిఖీలు చేసినా ఎలాంటి ఉపయోగం లేకుండాపోయిందంటున్నారు.

నామమాత్రపు తనిఖీలు..

గతంలో మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు నిషేధాన్ని విధించిన గత సంవత్సరంలో ఐదు,



మినీస్టేడియంలో గేట్‌ముందు వేసిన ప్లాస్టిక్ కవర్లు

ఆరుసార్లు తనిఖీలు చేశారు. పట్టుబడిన వారికి రూ.5వేల వరకు జరిమానాలు విధించారు. తర్వాత మళ్లీ ఏమాత్రం పర్యవేక్షణలేకపోవడంతో పట్టణంలో పలువ్యాపార దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు యథావిధంగా వ్యాపారులు విక్రయిస్తున్నారు. కూరగాయల మార్కెట్, సూపర్‌మార్కెట్లు, మటన్ ఇలా వివిధషాపుల్లో వ్యాపారులు ప్లాస్టిక్ వాడకాన్ని మానడం లేదు. డ్రైయినేజీలు శుభ్రంచేసే క్రమంలో పెద్దమొత్తంలో కవర్లు బయటపడుతున్నాయని మున్సిపల్ కార్మికులు వాపోతున్నారు. దీంతోప్లాస్టిక్ నిషేధానికి అధికారులు అడ్డుకట్ట వేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని ఆదేశాలు జారీ చేసినా సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో అమలు కావడంలేదు. ప్లాస్టిక్‌తో జరిగే అనర్థాలపై ప్రజలకు ఎలాంటి అవగాహన సైతం చేపట్టడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో నిషేధించేందుకు విస్తృతంగా తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జరిమానా విధిస్తాం..

పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వాడకుండా తగిన చర్యలు తీసుకున్నాం. వర్షాలు పూర్తిస్థాయిలో తగ్గిన వెంటనే పలు దుకాణాలను తనిఖీ చేయించి కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటాం. వ్యాపారులు, హోటల్స్, ఇతర దుకాణాల్లో ప్లాస్టిక్‌వంటి గ్లాస్‌లు, కవర్లు వాడితే తప్పనిసరిగా చట్టపరంగా కఠిన చర్యలుంటాయి.

– సునీత, మున్సిపల్ కమిషనర్, నారాయణపేట

సీడీపీఓను సస్పెండ్ చేయాలి

మద్దూరు: ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రోజాను సస్పెండ్ చేసే దాకా పోరాటాన్ని కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి బలరాం, అంగన్‌వాడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు శశికళ తెలిపారు. మూడోరోజూ రిలే దీక్షలో భాగంగా అతిథిగృహం వద్ద ఆయా మండలాల అంగన్‌వాడీలు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 10న పేటలోని మహిళ శిశుసంక్షేమ శాఖ పీడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తే పీడీ వేణుగోపాల్ సీడీపీఓను బదిలీచేసి, మెమోలను వెనక్కి తీసుకుంటూ విధుల నుంచి తొలగించిన అంగన్‌వాడీలపై మళ్లీ విచారణ చేపడతుమాని హామీ ఇచ్చారు. ఇదే విషయంపై మంగళవారం చర్చలకు పిలిచి సీడీపీఓకు వత్తాసు పలుకుతున్నారని తెలియజేశారు.



అతిథిగృహం వద్ద దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలకు న్యాయం చేసే వరకు దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకు జోషి, ఆశప్ప, అంజిలయ్య, అంగన్‌వాడీలు పుష్ప, కళావతి, రాధా, వాణి, వరలక్ష్మి, చంద్రకళ, బాలమణి, ఉమాప్రసన్న, రమభారతి పాల్గొన్నారు.

31న జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక



నారాయణపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 31న జిల్లా కేంద్రానికి వస్తున్నట్లు జిల్లా ఇంచార్జి మంద నరసింహ మాదిగ, కన్వీనర్ నాగేశ్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జిల్లా సన్నాహక సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి మంద కృష్ణ రాబోతున్నారన్నారు. జిల్లాలోని గ్రామాల్లో, పట్టణాల్లో ఉండే మాదిగలు, మాదిగ ఉప కులాల వారు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రభుదాస్, వెంకటేశ్, సత్యం తదితరులు ఉన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనపై సమావేశం



గ్రామసభకు హాజరైన ప్రజలు

మద్దూరు: మండల కేంద్రంలోని బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనపై బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అరుణ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ, ఎంపీపీ విజయలక్ష్మి, ఎంపీటీసీ వెంకటయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనలు చేయాలనే ఉద్దేశంతో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామపెద్దలు, ప్రజలు అభిప్రాయ సేకరణ చేపట్టి సెప్టెంబర్ 2, 3 తేదీలలో పూజారి రాఘవేంద్రచారి సూచన మేరకు నిర్ణయించారు. నిధి సేకరణ, బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు దాదాపు 40మందితో ఓ కమిటీని వేశారు. గ్రామంలో ప్రతిఇంటి నుంచి విరాళాలు సేకరించాలని తీర్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు రాంరెడ్డి, శివరాజ్, యాదరెడ్డి, రాములుగౌడ్, వీరేష్‌గౌడ్, శివకుమార్, శ్రీశైలం, షేక్‌అహ్మద్, బుగ్గప్ప, ముష్టి నర్సింహులు, తిరులప్ప పాల్గొన్నారు.

కోటకొండను మండలం చేయాలి

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండలో 78వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. బుధవారం మున్నురుకాపు సంఘం సభ్యులు దీక్షలో కూర్చోగా సాధన సమితి నాయకులు వారికి దండలు వేసి దీక్షలు ప్రారంభించి మాట్లాడారు.. కోటకొండను మండలం ప్రకటించే వరకు దీక్షలు చేస్తామన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు, మండలాలు చేస్తామని కేసీఆర్ ప్రకటించిన వెంటనే కోటకొండ గ్రామస్తులు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. కార్యక్రమంలో చెన్నప్పయాదవ్, నవీన్, వెంకట్రాములు, నర్సింహులు, బాలప్ప, రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

మాగనూర్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశంలో వివిధశాఖల అధికారులతో సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాచివడపోసిన నీటినే తాగాలని, ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు ఉంచాలని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. డెంగీ, మలేరియా, అతిసార, టైఫాయిడ్, కలరా, వాంతులు, విరేచనాలు, విషజ్వరాళ బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. లక్షణాలు కనబడిన వెంటనే చికిత్సకోసం ఆస్పత్రులకు తరలించాలని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఏపీఓ సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధిపై అవగహన కల్పిస్తున్న డాక్టర్ వెంకటరమణ

కారు, ఆటో ఢీ వ్యక్తికి గాయాలు

మాగనూర్: మండల పరిధిలోని ఒబ్లాపూర్ స్టేజీ వద్ద కారు, ఆటో ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఏఎస్ఐ మన్నన్ తెలిపిన వివరాలిలా.. మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర అతడిమిత్రులు దేవప్ప, నర్సింహులుతో కలిసి మక్తల్‌కు సొంత పనులనిమిత్తం ఆటోలోవెళ్లి తిరిగివస్తుండగా ఒబ్లాపూర్ స్టేజ్ వద్దకు రాగానే వెనుకనుంచి వస్తున్న కారు గమనించకుండా ఆటోను ఒక్కసారిగా తిప్పడంతో కారు ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తికి తలకు తీవ్రంగా గాయాలు కాగా మిగతా ఇద్దరికి స్వల్పంగా గాయాలైయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ మన్నన్ తెలిపారు.

అవకతవకలపై విచారణ చేపట్టాలి



డీసీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

నర్వ: పీఏసీఎస్‌లో మూడు ఏళ్లుగా రైతులకు అందాల్సిన రవాణ చార్జీలపై జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని డీసీఓకు వినతిపత్రం అందించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఎం.రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీసీఓ కార్యాలయంలోని సిబ్బందికి ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు సీజన్ల రవాణ చార్జీలు రైతులకు అందించకుండా పీఏసీఎస్ గతపాలకవర్గం చేసిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ అయ్యన్న, నరేందర్‌రెడ్డి, ఎండీ ఫజల్, నర్సింహరెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న సమ్మె




నారాయణపేట రూరల్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బుధవారం జీపీ కార్మికుల 21వరోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం జీపీ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్మికుల వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

మక్తల్: మున్సిపాలిటీ పరిధిలో చందాపూర్ గ్రామానికి చెందిన లింగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కుటుంబపరిస్థితి ఇబ్బంది ఉండడంతో జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టుసంఘం అధ్యక్షుడు శివశంకర్, గౌరవ అధ్యక్షుడు అంజన్‌ప్రసాద్, అంజయ్య, డి.సురేందర్, వర్కూర్ రాజు, తిరుపతి, ఆంజనేయులు, తిరుపతి, వెంకటేష్, కార్యదర్శులు రాందం, నర్సింహ, వెంకట్‌రాములు, రాంకోటి, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసన ర్యాలీ

నారాయణపేట: క్రైస్తవ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న అరాచకాలు దాడులు, హింసలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరిగిన దాడులను ఖండిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏఓ నర్సింగ్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన ర్యాలీలో రేవ ప్రవీణ్‌కుమార్, రేవప్రసాద్, సామ్యూల్, జాన్సన్, పరంజ్యోతి, రత్నయ్య, దేవానంద్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న క్రైస్తవులు

హరితహారం మొక్కల పంపిణీ



గొల్లపల్లిలో మొక్కలు పంపిణీ సర్పంచ్ పెద్దలక్ష్మి

మక్తల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా మండలంలోని గొల్లపల్లిలో సర్పంచ్ పెద్దలక్ష్మి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటడంతో పాటుగా వాటి సంరక్షణ చేపట్టేవిధంగా ప్రజలందరికీ భాగస్వాములుగా చేయాన్న ఉద్దేశంతో ఇంటింటి మొక్కలు పంపిణీ చేపట్టిందని తెలిపారు. కార్యక్రనమంలో కార్యదర్శి మౌనిక, ఆశోక్, కురుమూర్తి, తదితరలు పాల్గొన్నారు.

ముసురు వర్షానికి కూలిన మట్టి ఇళ్లు

నారాయణపేటటౌన్: ఎడతెరిపి లేని ముసురు వర్షానికి మట్టి ఇళ్లు కూలిపోయాయి. ఈ విషయం గుర్తించిన పదోవార్డు కౌన్సిలర్ మేఘ శ్రీపాద్ వార్డులో బుధవారం పర్యటించారు. ఎవరూ కూడా శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండకుండా జాగ్రత్త పాటించాలని ప్రజలకు సూచించారు. ఇప్పటివరకు దాదాపు 15కుపైగా ఇళ్లు కూలిపోయినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తచెదారం చెత్తవాహనంలో వేయాలని ప్రజలకు తెలియజేశారు.



పరిమాళపురంలో కూలిపోయిన మట్టి ఇల్లు

బంగారు తెలంగాణ దిశగా బీఆర్ఎస్ అభివృద్ధి

- ఏడు గ్రామాల్లో రూ. 1.46 కోట్ల పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నుడిగాలి పర్యటన

దామరగిద్ద: స్వరాష్ట్రంలో అభివృద్ధి ఫలాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగారెడ్డిపల్లి, ఉల్లిగుండం, సుద్దబండతండా, దేశాయ్‌పల్లి, ఆశన్‌పల్లి, క్యాతన్‌పల్లి గ్రామాల్లో ఒక్కో భవనానికి రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనాలకు, క్యాతన్‌పల్లిలో రూ. 20 లక్షలతో హెల్త్ సబ్‌సెంటర్, చాకలోన్‌పల్లిలో రూ. 6 లక్షలతో బస్‌షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణలో గతతొమ్మిదేళ్లలో ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక పంచాయతీలు ఉండాలని నిధులు మంజూరు చేసిందన్నారు. హెల్త్‌సబ్‌సెంటర్‌లు, బస్‌షెల్టర్‌లు, నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, విండో అధ్యక్షుడు ఈదప్ప, జెడ్పీటీసీ లావణ్య, మండల అధ్యక్షుడు ఆశన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, మాజీఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కిషన్‌రావు, రాచప్ప, తిప్పన్న, సర్పంచ్‌లు కిష్టారెడ్డి, దేవేందర్‌రాథోడ్, వెంకటమ్మ, సురేఖ, వీరారెడ్డి, లావణ్య, సాయిరెడ్డి, శరణప్ప పాల్గొన్నారు.



ఆశన్‌పల్లిలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



అమరవీరులకు నివాళులర్పిస్తున్న యువకులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని బీసీ బాలుర హాస్టల్‌లో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర జవాన్‌లకు నివాళులర్పించారు. దేశం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తున్నారని సైనికుల సేవలను కొనియాడారు. అదే విధంగా కార్గిల్‌ను దేశానికి అందించిన జవాన్‌లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్, వెంకటరమణ, ఆకాష్, సాయికుమార్, నరేష్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో బుధవారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక వివేకానంద స్వామి చౌరస్తాలో జవాన్‌లకు నివాళులర్పించారు. వీహెచ్‌పీ, బీంరెడ్డి, వాకిటి భీమన్న, మల్లికార్జున్‌రావు, మోనప్పచారి, శ్రీనివాసులు, అక్షయ్, ఆంజనేయులు, రాములు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని కార్గిల్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సత్యపాల్ మాట్లాడుతూ.. 1999లో కార్గిల్ విజయానికి సూచనగా గ్రామంలోని ప్రధాన చౌరస్తాకు కార్గిల్ చౌరస్తాగా నామకరణం చేసినట్లు తెలిపారు. ప్రతిఏడాది కార్గిల్ అమరవీరుల పేరుపై పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, వసంత్‌కుమార్, మహేష్‌కుమార్, పోలీస్‌సిబ్బంది చెన్నరాయుడు, బషీర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కులాల వారీగా రిజర్వేషన్లు కల్పించాలి

మక్తల్: చత్రపతి సాహుమహరాజ్ స్ఫూర్తితో కులాలవారీగా రిజర్వేషన్లు కల్పించాలని బీసీనాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రిజర్వేషన్ డే ఘనంగా నిర్వహించారు. సాహుమహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి వెంకటయ్య మాట్లాడుతూ.. కొల్లాపూర్ సంస్థానంలో మొట్టమొదటగా కులాల వారీగా రిజర్వేషన్లు అమలుచేసిన ఘనుడు సాహుమహరాజ్ అని కొనియాడారు. కార్యక్రమంలో అర్జున్‌రాజు, అమీర్, జుట్లనరేందర్, బండారి చంద్రశేఖర్ పరుశారాం తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తునన నాయకులు

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ



నారాయణపేట రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో కలిసి ఆయన కేక్‌కట్ చేశారు. అనంతరం శ్యాసన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, నోటుపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తన జీవితం ప్రజాసేవకు అంకితమని, సేవతోనే గుర్తింపు లభిస్తుందన్నారు.ఏపీఎం శకుంతల, సూపరింటెండెంట్ శోభారాణి, శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి, వెంకటేష్, సందుల బస్వరాజు పాల్గొన్నారు.